


**1.** దేశవ్యాప్తంగా దాదాపు వెయ్యి విద్యాసంస్థల్లో విద్యార్థులకు స్ఫూర్తినిచ్చేలా పరమవీరచక్ర పురస్కార గ్రహీతల చిత్రాలను గోడలపై ఏర్పాటు చేసేందుకు కేంద్రం కొత్తగా తీసుకువచ్చిన 'విద్యా వీరత అభియాన్' కార్యక్రమాన్ని కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రి ప్రకాష్ జావడేకర్ దిల్లీలో ఏ రోజున ప్రారంభించారు?

ఎ) 2017 ఏప్రిల్ 2 బి) 2017 ఏప్రిల్ 12
సి) 2017 మే 2 డి) 2017 మే 12

**2.** రాష్ట్ర బడ్జెట్‌కు సంబంధించి ఆర్థిక సంవత్సరాన్ని ఏప్రిల్‌తో కాకుండా జనవరితో మొదలు పెట్టాలని ఏ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది? (ఇటీవల నీతి ఆయోగ్ పాలక మండలి సమావేశంలో ఆర్థిక సంవత్సరాన్ని ఏప్రిల్-మార్చి పద్ధతి నుంచి జనవరి - డిసెంబరు విధానానికి మార్చాలనే ఆలోచనకు ప్రధాని నరేంద్ర మోదీ మద్దతు పలికిన నేపథ్యంలో ఈ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది)

ఎ) గుజరాత్ బి) మధ్యప్రదేశ్
సి) ఉత్తర్ ప్రదేశ్ డి) మహారాష్ట్ర

**3.** 100 రోజుల్లో 100 'డిజిటల్ గ్రామాల'ను సృష్టించిన బ్యాంక్ ఏది? (ఈ ఏడాది చివరికల్లా మరో 500 గ్రామాలను జత చేయనున్నట్లు బ్యాంక్ ఇటీవల వెల్లడించింది. 100 గ్రామాల ప్రాజెక్టులో భాగంగా 11,300 గ్రామీణులకు (అందులో 70% మహిళలే) బ్యాంకు వృత్తి నైపుణ్య శిక్షణ ఇచ్చింది. 2 లక్షల బ్యాంకు ఖాతాలను తెరచింది. ఈ 100 గ్రామాల్లోని ఖాతాదారులకు రూ. 14 కోట్ల దాకా రుణ సహాయం అందించింది)

ఎ) భారతీయ స్టేట్ బ్యాంక్ బి) ఐసీఐసీఐ బ్యాంక్
సి) ఆంధ్రా బ్యాంక్ డి) హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్

**4.** ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవాన్ని ఏ రోజున నిర్వహిస్తారు?

ఎ) మే 1 బి) మే 2 సి) మే 3 డి) మే 4

**5.** ఏ నగరంలోని యోగా గురు బాబా రాందేవ్‌కు చెందిన పతంజలి యోగ పీఠంలో పరిశోధన సంస్థను 2017 మే 3 న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు? (దేశంలో 70 వేల మూలికలపై 'వరల్డ్ హెర్బల్ ఎన్‌సైక్లోపీడియా - ప్రపంచ మూలికా విజ్ఞాన సర్వస్వం' పేరుతో రాందేవ్ అనుచరుడు ఆచార్య బాలకృష్ణ రూపొందించిన గ్రంథాన్ని మోదీ ఈ సందర్భంగా ఆవిష్కరించారు.)

ఎ) డెహ్రాడూన్ బి) నైనిటాల్
సి) వారణాసి డి) హరిద్వార్

**6.** ఆగమ శాస్త్రాన్ని అనుసరించి కలియుగ వైకుంఠనాథుడు శ్రీవేంకటేశ్వర స్వామికి నివేదించే ప్రసాదాల గురించి 'ది సేక్రెడ్ ఫుడ్స్ ఆఫ్ గాడ్' పేరుతో ఇటీవల పుస్తకాన్ని ఎవరు రచించారు?

ఎ) రమణ దీక్షితులు బి) డి. సాంబశివరావు
సి) అనిల్ కుమార్ సింఘాల్ డి) డాలర్ శేషాద్రి



**జాతిపిత మహాత్మా గాంధీ చదువుకున్న రాజ్‌కోట్ నగరంలోని 'ఆల్ఫ్రెడ్ ఉన్నత పాఠశాల'ను ప్రదర్శనశాలగా తీర్చిదిద్దాలని ఇటీవల గుజరాత్ ప్రభుత్వం నిర్ణయించింది. గుజరాతీ మాధ్యమంలో బోధన జరిగే ఈ పాఠశాలను 'మోహన్‌దాస్ గాంధీ ఉన్నత పాఠశాల'గా పిలుస్తారు. జాతిపిత 1887 లో ఈ పాఠశాలలో చదువు పూర్తి చేసుకున్నారు. అప్పట్లో ఆంగ్లమాధ్యమంలోనే చదువు చెప్పేవారు. 1857 లో అప్పటి జునాగఢ్ నవాబు ఈ పాఠశాల భవనాన్ని నిర్మింపజేశారు.**

**వ్యక్తిగత భద్రతకు సంబంధించి వివిధ అంశాల ఆధారంగా రూపొందించిన జాబితాలో లగ్సెంబర్గ్ ప్రపంచంలోనే అత్యుత్తమ దేశంగా నిలిచింది. తర్వాతి స్థానాల్లో సింగపూర్, జపాన్, కెనడా, మాల్టా నిలిచాయి. సురక్షిత, భద్రమైన దేశాల జాబితాలో భారతదేశం 49 వ స్థానంలో నిలిచింది.**

# ప్రతిభ

# అత్యంత పరిశుభ్రమైన నగరం ఏది..?

## కరెంట్ అఫైర్స్

**7.** 2017 మార్చిలో దిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో జరిగిన తొమ్మిదో ద్వైవార్షిక గ్రాస్‌రూట్ ఇన్నోవేషన్ అవార్డుల కార్యక్రమంలో జాతీయ స్థాయిలో రవాణా విభాగంలో మూడో అవార్డును గెలుపొందిన తెలంగాణా వాసి ఎవరు? (మోటారు సైకిల్, ఆటోరిక్షా టైర్లకు పంక్చర్లు పడకుండా మెదక్‌కు చెందిన ఈయన తయారు చేసిన లేపనానికి ఈ అవార్డు లభించింది.)

ఎ) కేదారేశ్వర్‌రావు బి) సతీష్ చందర్
సి) పాండురంగారావు డి) శ్రీనివాసరావు

**8.** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో తొలిసారిగా శాసనసభ, శాసనమండలి సమావేశాలు ఏ రోజున ప్రారంభమయ్యాయి? (రాష్ట్ర విభజన అనంతరం అతి తక్కువ సమయంలోనే అంటే 192 రోజుల్లో శాసనసభ భవన నిర్మాణం పూర్తి చేసుకుని, సమావేశాలు ప్రారంభించడం విశేషం. తాత్కాలిక భవనంగానే దీన్ని ఏర్పాటు చేసినా ఎలాంటి లోటుపాట్లు లేకుండా తీర్చిదిద్దారు. తొలిసారిగా కొలువుతీరిన ఉభయ సభల సంయుక్త సమావేశంలో గవర్నర్ నరసింహన్ ప్రసంగించారు.)

ఎ) 2017 మార్చి 6 బి) 2017 మార్చి 8
సి) 2017 మార్చి 10 డి) 2017 మార్చి 12

**9.** 2013 లో దేశంలో రైతు కుటుంబాల స్థితిగతులపై నిర్వహించిన సర్వే ప్రకారం రైతుల కుటుంబ ఆదాయంలో దేశంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వరుసగా ఎన్నో స్థానాల్లో నిలిచాయి? (సర్వే ప్రకారం దేశంలోని వ్యవసాయ కుటుంబ నెలసరి సగటు ఆదాయం రూ. 6,426 మేర ఉంది. ఇందులో తెలంగాణలోని రైతు కుటుంబాల ఆదాయం రూ. 6,311, ఏపీలోని రైతు కుటుంబాల ఆదాయం రూ. 5,979 మేర ఉన్నట్లు తేలింది. దేశంలో అన్ని రాష్ట్రాల కంటే పంజాబ్ రైతు కుటుంబ ఆదాయం అత్యధికంగా రూ. 18,059 ఉంది. ఆ తర్వాతి స్థానాల్లో హరియాణా, జమ్ము కశ్మీర్ రైతులు ఉన్నట్లు కేంద్ర ప్రభుత్వం ఇటీవల వెల్లడించింది.)

ఎ) 15, 17 బి) 17, 19
సి) 19, 21 డి) 21, 23

**10.** 2016 నవంబరు 8 న పెద్దనోట్ల రద్దు అనంతరం, 2017 మార్చి 3 నాటికి దేశంలో చెలామణిలో ఉన్న మొత్తం నగదు విలువ ఎంతగా ఉందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది?

ఎ) రూ. 10.73 లక్షల కోట్లు
బి) రూ. 11.73 లక్షల కోట్లు
సి) రూ. 12.73 లక్షల కోట్లు
డి) రూ. 13.73 లక్షల కోట్లు

**11.** భూరి విరాళాలు ప్రకటించే వితరణశీలి, అమెరికా వ్యాపార దిగ్గజం డేవిడ్ రాక్‌ఫెల్లర్ 2017 మార్చిలో ఎక్కడ మరణించారు? (డేవిడ్ తన జీవిత కాలంలో సుమారు రూ. 13 వేల కోట్ల విరాళాలు ఇచ్చారు.)

ఎ) న్యూయార్క్ బి) వాషింగ్టన్
సి) ఫ్లోరిడా డి) శాన్‌ఫ్రాన్సిస్కో

**12.** గోవా నూతన ముఖ్యమంత్రిగా ఇటీవల మనోహర్ పారికర్ బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో ఆయన నిర్వహించిన రక్షణ శాఖను ఎవరికి అప్పగించారు?

ఎ) సురేష్ ప్రభు బి) రాజ్‌నాథ్ సింగ్
సి) వెంకయ్యనాయుడు డి) అరుణ్ జైట్లీ

**13.** రాష్ట్రాలు - నూతన ముఖ్యమంత్రులకు సంబంధించి సరైన జతలను గుర్తించండి.

a) పంజాబ్ i) ఎన్. బిరెన్ సింగ్
b) ఉత్తరాఖండ్ ii) యోగి ఆదిత్యనాథ్
c) ఉత్తర్ ప్రదేశ్ iii) త్రివేంద్ర సింగ్ రావత్
d) మణిపూర్ iv) కెప్టెన్ అమరేందర్ సింగ్

ఎ) a-i, b-iii, c-ii, d-iv బి) a-i, b-iv, c-ii, d-iii
సి) a-iv, b-i, c-ii, d-iii డి) a-iv, b-iii, c-ii, d-i

**14.** శాంతి సమయంలో ఇచ్చే ద్వితీయ ఉత్తమ సాహస పురస్కారం 'కీర్తిచక్ర'ను ఎవరికి ప్రకటించారు?

ఎ) నాయబ్ సుబేదార్ విజయ్ కుమార్
బి) లెఫ్టినెంట్ జనరల్ దేవరాజ్ అన్బు
సి) కార్పొరల్ గురుసేవక్ సింగ్
డి) మేజర్ రోహిత్‌సూరి

**జవాబులు**

| | | | | |
|---|---|---|---|---|
| 1–సి | 4–సి | 7–సి | 10–బి | 13–డి |
| 2–బి | 5–డి | 8–ఎ | 11–ఎ | 14–డి. |
| 3–బి | 6–ఎ | 9–సి | 12–డి | |



రచయిత
- సీహెచ్. కృష్ణప్రసాద్
విషయ నిపుణులు

## దక్షిణాసియా ఉపగ్రహ ప్రయోగం

★ ఏడు దక్షిణాసియా దేశాలకు విస్తృత ప్రయోజనం చేకూర్చే జీశాట్-9 ఉపగ్రహాన్ని 2017 మే 5 న ఇస్రో విజయవంతంగా ప్రయోగించింది. జీఎస్ఎల్‌వీ-ఎఫ్09 వాహక నౌక ఈ ఉపగ్రహాన్ని దిగ్విజయంగా కక్ష్యలో ప్రవేశపెట్టింది.

★ భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రమైన శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్) ఇందుకు వేదికైంది.

**దక్షిణాసియా ఉపగ్రహం ప్రత్యేకతలు:**

★ జీఎస్ఎల్‌వీ వరుసలో ఇది 11 వది. ఇందులో దేశీయంగా అభివృద్ధిపరిచిన క్రయోజెనిక్ ఇంజిన్‌ను ఉపయోగించారు.

★ జీశాట్-9 ఉపగ్రహంలో 12 కేయూ బ్యాండ్ ట్రాన్స్‌పాండర్లు ఉన్నాయి.

★ జీవితకాలం 12 ఏళ్లు. బరువు 2,230 కిలోలు. ఉపగ్రహానికి రూ. 235 కోట్లు వ్యయం చేశారు.

★ దక్షిణాసియా ఉపగ్రహ సేవలను సార్క్ సభ్య దేశాలైన భారత్, అఫ్గనిస్థాన్, బంగ్లాదేశ్, భూటాన్, నేపాల్, మాల్దీవులు, శ్రీలంక ఉపయోగించుకోనున్నాయి.

★ సార్క్ దేశాలకు టెలికమ్యూనికేషన్, బ్రాడ్‌కాస్టింగ్ సేవల్లో (టెలివిజన్, డీటీహెచ్, వీశాట్, టెలి ఎడ్యుకేషన్, టెలి మెడిసిన్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్) ఈ ఉపగ్రహ సేవలు ఎంతగానో ఉపయోగపడనున్నాయి.

★ సార్క్ సభ్య దేశాలకు ఉపగ్రహాన్ని బహుమానంగా ఇస్తామని 18 వ సార్క్ సదస్సు సందర్భంగా మోదీ ప్రకటించిన నేపథ్యంలో ఇస్రో జీశాట్-9 ఉపగ్రహానికి రూపకల్పన చేసింది. ఈ ప్రాజెక్టు నుంచి పాకిస్థాన్ గతంలోనే వైదొలగింది.

## స్వచ్ఛ భారత్ సర్వే-2017

★ స్వచ్ఛ భారత్ సర్వే-2017 పేరుతో దేశంలోని 434 నగరాల్లో పారిశుద్ధ్య పరిస్థితులపై ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించిన కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ వాటిని క్రోడీకరించి, మే 4 న ర్యాంకులను ప్రకటించింది.

★ దేశంలో అత్యంత పరిశుభ్రమైన నగరంగా మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ నిలిచింది.

★ జాబితాలో ద్వితీయ స్థానంలో భోపాల్, తృతీయ స్థానంలో విశాఖపట్నం, నాలుగో స్థానంలో సూరత్ నిలిచాయి.

★ తిరుపతి 9 వ స్థానంలో, హైదరాబాద్ 22 వ స్థానంలో నిలిచాయి. ఉత్తర్ ప్రదేశ్‌లోని గోండా అత్యంత చెత్తనగరంగా చిట్టచివరిస్థానంలో ఉంది.

★ ప్రధాని మోదీ నియోజకవర్గమైన వారణాసి 32 వ స్థానంలో నిలిచింది. 2014 లో ఈ నగరం 418 వ స్థానంలో నిలిచింది. 2016 లో 65 వ స్థానంలో నిలిచి ఈ ఏడాది ర్యాంకును మెరుగుపరుచుకుంది.

★ దేశంలో అగ్రస్థానంలో నిలుస్తూ వచ్చిన మైసూరు ఈసారి అయిదో స్థానంతో సరిపెట్టుకుంది.

★ మొదటి 50 ర్యాంకుల్లో గుజరాత్‌కు చెందినవి 12, మధ్యప్రదేశ్‌కు చెందినవి 11 నగరాలు ఉన్నాయి. ఆ తర్వాతి స్థానంలో ఆంధ్రప్రదేశ్ (8 నగరాలు) ఉంది. దిల్లీ నగర పాలక సంస్థ ప్రాంతం ఈ సర్వేలో ఏడో స్థానంలో నిలిచింది. ఆరో స్థానంలో తిరుచిరాపల్లి, ఎనిమిదో స్థానంలో నవీ ముంబయి, పదో స్థానంలో వడోదరా నిలిచాయి.

★ 'స్వచ్ఛ భారత్ సర్వే-2017'లో మొదటి 50 ర్యాంకుల్లోని తెలుగు నగరాలు: విశాఖపట్నం (3), తిరుపతి (9), విజయవాడ (19), హైదరాబాద్(22), వరంగల్ (28), సూర్యాపేట (30), తాడిపత్రి (31), నర్సరావుపేట (40), కాకినాడ (43), తెనాలి (44), సిద్దిపేట (45), రాజమండ్రి (46).

★ ఆరు బయట మల విసర్జన అలవాటును రూపుమాపడం, ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరణ, వ్యర్థాలను సమర్థంగా తరలించడం లాంటి అంశాలను సర్వేలో ప్రామాణికంగా తీసుకున్నారు.

★ పరిశుభ్రతపై బాలల్లో అవగాహన కల్పించడానికి ఉద్దేశించిన కథల పుస్తకాలు నాలుగింటిని ఈ సందర్భంగా మంత్రి వెంకయ్యనాయుడు దిల్లీలో ఆవిష్కరించారు. 'స్వచ్ఛ్ జంగిల్‌కీ కహానీ- దాదీకీ జుబానీ' పేరుతో వెలువడిన ఈ పుస్తకాలను 15 భాషల్లోకి అనువదించారు. ప్రముఖ బాలల కథా రచయిత మధుపంత్ రచించిన ఈ పుస్తకాలను సమాచార-ప్రసార మంత్రిత్వ శాఖలోని ప్రచురణల విభాగం ముద్రించింది.

## భారత్‌కు 'బీబీబీ-' రేటింగ్

★ ఫిచ్ రేటింగ్స్ సంస్థ 2017 మేలో మళ్లీ భారత రేటింగ్‌ను యథాతథంగా ఉంచింది. దేశ ద్రవ్యస్థితి బలహీనంగా ఉందనే కారణాన్ని చూపుతూ స్థిర అంచనాతో కూడిన 'బీబీబీ–'ను కొనసాగించింది

★ పెట్టుబడులకు సంబంధించి ఇది అతి తక్కువ గ్రేడ్. 11 ఏళ్లుగా భారత్‌కు 'ఫిచ్' ఇదే రేటింగ్ ఇస్తుండటం గమనార్హం.

★ అయితే రానున్న సంవత్సరాల్లో భారతదేశ వృద్ధి రేటు 7.7 శాతానికి పెరిగే అవకాశం ఉందని ఫిచ్ అంచనా వేసింది. 2016 లో భారత వృద్ధిరేటు 7.1 శాతంగా నమోదైంది.

★ చివరిసారిగా 2006 లో భారత్ రేటింగ్‌ను ఫిచ్ 'బీబీబీ+' నుంచి 'బీబీబీ–'కు పెంచింది. ఆ తర్వాత 2012 లో ప్రతికూల అంచనాకు మార్చింది. తిరిగి ఆ తర్వాత ఏడాదికి స్థిరత్వానికి సవరించింది. ప్రతికూల వ్యాపార పరిస్థితులు, బలహీన ద్రవ్యస్థితి తదితరాల దృష్ట్యా 'బీబీబీ-' రేటింగ్‌ను కొనసాగిస్తున్నట్లు ఫిచ్ వెల్లడించింది. సంస్కరణల అమలుతో రానున్న రోజుల్లో వ్యాపార పరిస్థితులు మెరుగయ్యే అవకాశం ఉందని పేర్కొంది.

**ప్రతిభ పేజీలపై మీ సూచనలు పంపాల్సిన మెయిల్ ఐడీ**
pratibhadesk@eenadu.net